05ATP06_05ATP06.qxd 07-06-2025 AM 12:30 Page 1



## విత్తన వేరుశనక్కాయలు 90శాతం సబ్సిడీతో ఇవ్వాలి



రైతులను ఆదుకోవాలని మాట్లాడుతున్నరైతు సంఘం నాయకులు

నల్లచెరువు, జూన్ 6 ప్రభాతవార్త

వేరుశనగ గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 245000 హెక్టార్లు సాగు చేశారు అయితే అతివృష్టి అనావృష్టి వలన రైతులకు పంట చేతికి అందక ముందే నష్టపోయారు ఇక అరకొరగా పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు గత్యంతరం లేక జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు కొంతమంది రైతులు వలసలు పోవడం జరిగింది మరి కొంతమంది రైతులు అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ఉపాధ్యక్షులు శివన్న జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు మండల కార్యదర్శి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న సన్నకారు పేద రైతులు కు వేరుశనగ కాయలు కొనుగోలు చేయడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వేరుశన కాయలు 90 సబ్సిడీతో ఇచ్చి ఎకరాకు మూడు పాకెట్ల ప్రకారం 5 ఎకరాలకు 15 ప్యాకెట్లు ఇచ్చి రైతును ఆదుకోవాలని, వీటికి తోడు ప్రత్యామ్నాయ విత్తనాలు కందులు ఆముదాలు ఉలవలు ఇతర విత్తనాలు కూడా 90 సబ్సిడీతో ఇవ్వాలని ఆం ధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు వీటికి తోడుగా రైతుకు అన్నదాత సుఖీభవ డబ్బులు వెంటనే ఇవ్వాలని వాటికి సంబంధించిన ఎరువులను కూడా సబ్సిడీతో ఇచ్చి ఆదుకోవాలని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన వా గ్దానం ప్రకారం ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఒకేసారి ఇవ్వాలని అదేవిధంగా ఒక్కొక్క రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు

## ప్రతి గ్రామంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి



సమావేశమైన ఎంఆర్‌పిఎస్ నాయకులు

తాడిపత్రిటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ చిన్న సుబ్బారావు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న ఎంఆర్‌పిఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని పిలుపునిస్తూ ఈ నెల రోజుల పాటు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి సంస్థ గత నిర్మాణం పూర్తి చేయాలని, తాడపత్రి నియోజకవర్గంలో అన్ని మండల మరియు ప్రతి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీలు ఎంఎస్‌పి మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీలు ప్రతి గ్రామంలో కమిటీలు నిర్మాణం జరగాలన్నారు. ప్రతి గ్రామంలో జులై 7 తేదీ దండోరా జండా ఎగురవేయాలని, ప్రతి గ్రామంలో చదువుకున్న యువకులు మాత్రమే ఎంఆర్‌పిఎస్ కమిటీ నాయకులు ఎన్నుకోవాలన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఇన్‌చార్జ్‌లను నియమించడం జరిగిందని, తాడిపత్రి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నూతన కమిటీ నిర్మాణం జరగాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పెద్దిరాజు, టి.ఆదినారాయణ, చింత పురుషోత్తం, భూపతి, సిబి రవి, కంబగిరి, పవన్‌కుమార్, దేవరాజు, గుర్రప్ప, ఆదినారాయణ, గిరి, నాగరాజు, కంబగిరి, అంజి, భార్గవ్, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

ఓబులదేవరచెరువు, జూన్ 6, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆవరణంలోని శ్రీ విద్యా గణపతిస్వామివారి సన్నిధిలో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా జ్యేష్ఠ మాసంలో తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తృతీయ వార్షిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా శ్రీ విద్యా గణపతిస్వామివారి సన్నిధిలో స్వామివారి మూల విరాట్ విగ్రహానికి అభిషేకాలు, పుష్పాలతో అలంకరించి దీప ధూప నైవేద్యం సమర్పించి, అనంతరం పురోహితులు పంచరత్న సురేష్ శర్మ వేదమంత్రాలతో చిన్నారులకు బీజాక్షరం ఉచ్చారిస్తూ భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం శుభకార్యం నిర్వహించామన్నారు. జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోదూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో 224 మంది చిన్నారులకు తహశీల్దార్ అనంతచారి, రిటైర్డ్ ఎంపిడివో రాబర్ట్ విల్సన్, ఉపాధ్యాయులు గౌస్ లాజమ్ సమక్షంలో ఉచితంగా పలక బలపాలు అందించినట్లు తెలిపారు. విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫకృద్దీన్, తెదేపా మైనారిటీ సభ్యులు చాంద్ బాషా, తెదేపా మహిళా అధ్యక్షురాలు సుహాసిని సహకారాలతో వందలాది మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారికి, సుబ్రహ్మణ్య స్వామివారికి, లక్ష్మి నరసింహస్వామి వారికి, వీరబ్రహ్మేంద్రస్వామి వారికి, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజా

## మహమ్మదాబాద్‌లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, జూన్ 6 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్, తుమ్మల గ్రామపంచాయతీల్లో శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ నాడు వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు, పురుగు మందులకు స్వస్తి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, డాక్టర్ దూరయ్‌మురుగన్ రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలోని ఏడు వందల జిల్లాల్లో రెండు వేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాల్లో పర్యటించి నూతన సాంకేతికత, కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాలపై సమాచారం, నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, డ్రోన్ స్ప్రేయింగ్ తదితర అంశాలపై పాల్గొంటున్నారని తెలిపారు. పంటల సాగులో అనువైన విత్తనాలు, వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడులపై ఆధారపడి వుంటాయన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చిరొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలియచేశారు. అనంతరం భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి చర్చించారు. అలాగే వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు. విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు, ఈ కార్యక్రమాన్ని మే 29 నుండి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మాధవి, డాక్టర్ దూరయ్ మురుగన్, ఆమడగూరు మండల వ్యవసాయ అధికారి ఐ.వెంకటరమణాచారి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది హాజరయ్యారు.

## వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ రవికుమార్ .



ఇంటి వద్దకే వృద్ధులకు రేషన్ బియ్యాన్ని అందజేస్తున్న తహసిల్దార్ రవికుమార్.

నల్లచెరువు జూన్ 6 ప్రభాత వార్త.

నల్లచెరువు మండల కేంద్రంలోని శుక్రవారం రేషన్ షాప్ 3. నెంబర్ గల డీలర్ రూపేష్. ద్వారా రేషన్ బియ్యాన్ని అధికారుల సమక్షంలో. వృద్ధుడు. భీమిశెట్టి విశ్వనాథ్ కు. పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 60, సంవత్సరాల పైబడి ఉన్న వృద్ధులకు వికలాంగులకు రేషన్ షాప్ కు వచ్చి రేషన్ బియ్యాన్ని తీసుకో లేరు కాబట్టి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యాన్ని అందజేస్తామని తెలిపారు. తాసిల్దార్ సిబ్బంది లక్ష్మీపతి పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవికి కుంకుమార్చనలు



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వున్న పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు శంకరయ్యాశర్మ, గిరిశర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పహారాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## బళ్లారి జిల్లలో హెల్మెట్ వాడకం తప్పనిసరి

### - మినహాయింపులు లేవు - జీవితానికి, జీవనోపాధికి తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి - జిల్లా ఎస్పీ డా.శోభారాణి



సార్వజనికులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న జిల్లా ఎస్పీ డా.శోభారాణి

బళ్లారి, జూన్06, ప్రభాతవార్త; వేగం కన్నా ప్రాణం మిన్నా అని, ప్రతి మోటార్ సైకిళ్ల వాహనదారులు తప్పనిసరిగా ధరించాలని జిల్లా ఎస్పీ డా.శోభారాణి అన్నారు. శుక్రవారం నగరంలోని కనకదుర్గమ్మ ఆలయ సర్కిల్‌లో ఎస్పీ నిర్వహించిన హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో ప్రజలకు హెల్మెట్లు, గులాబీలను పంపిణీ చేసిన తర్వాత ఆమె మాట్లాడారు. ప్రమాదాల్లో ద్విచక్ర వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, వాటిలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో తలకు గాయాలై చాలా మంది మరణించారన్నారు. దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమే నన్నారు. అందువల్ల మీ కుటుంబానికి, మిమ్మల్ని నమ్మే వారికి హెల్మెట్ ధరించడం తప్పని సరి అని ఆమె చెప్పారు. వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల కారణంగా తలకు గాయాలు కాకుండా నిరోధించవచ్చున్నారు. పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించాలని, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే అక్కడికక్కడే రూ.500 జరిమానా విధిస్తామన్నారు. 18 సంత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తి వాహనం నడపడం కూడా నేరమేనని, ట్రాఫిక్ నియమాలను పాటించడం తప్పనిసరి అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించడం అలవాటుగా మారితే అధికారులతో సహా ప్రతిఒక్కరూ మన భద్రత కోసం హెల్మెట్ ధరించాలన్నారు. జిల్లాలో అతివేగం, మద్యం తాగి వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయన్నారు. దీనిని నివారించడానికి వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నవీన్‌కుమార్, రవికుమార్, బళ్లారి సిటీ సబ్ డివిజన్ డీయస్పీ చంద్రకాంత్‌నందారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అయ్యన్నగౌడ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న మండల శాఖ అధికారులు



నల్లచెరువు జూన్ 6, ప్రభాతవార్త

నల్లచెరువు గ్రామ పంచాయతీ. పత్రావండ్లపల్లి నందు శుక్రవారం ఉదయం ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఈఓఆర్డి శకుంతల, సర్పంచ్ పంచరత్నమ్మ సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధులను ప్రతేక పారిశుధ్య పనులు చేపట్టి దోమలు కీటకాలు వ్యాపించకుండా గ్రామ ప్రజలు అనారోగ్య బారిన పడకుండా వీధుల గుండా బ్లీచింగ్ చేయించారు జరిగింది ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ లు నరేష్ కుమార్,కిషోర్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక



లక్ష్మీపతి ←

→ మహబాబ్ షహీద్



యాడికి, జూన్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు లక్ష్మీపతి (95 మార్కులు), మహబూబ్ షహీద్ (91 మార్కులు)లు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీం పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మారుతి ఒ ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు వెంకటేష్, రామాంజనేయులు, జాఫర్, కేశవ్, నారాయణస్వామి, తదితరులు విద్యార్థులను అభినందించారు.

## 9,10,11 తేదీల్లో రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు

తాడిపత్రిటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

ఈ నెల 9,10,11 తేదీల్లో తాడిపత్రిలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబా తెలిపారు. ఈ పోటీల్లో సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్, మొత్తం నాలుగు విభాగాల్లో క్యోరూగి (ఫైట్) పూంసే (కటాస్) కేటగిరిల్లో రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది క్రీడాకారులు పాల్గొంటారని ఈ పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులు ఈ నెల 23,24,25తేదీల్లో జరుగబోవు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## యోగా వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు

### డి ఎం అండ్ హెచ్ ఓ డా. బి దేవి





యోగాసనాలు గురించి వివరిస్తున్న అధికారులు పాల్గొన్న సిబ్బంది

అనంతపురం జూన్ 6 ప్రభాతవార్త

యోగాసనాలు చేయడం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం యోగేంద్ర మాస ఉత్సవాలలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ వద్ద మున్సిపల్ సిబ్బందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వివేకానంద ఆర్ట్స్ కాలేజ్ యోగా సెంటర్ గురువు వై. ఆంజనేయులు ఆసనాల ప్రాముఖ్యత తెలియజేస్తూ యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ యోగాసనాలు వేయడం వలన మానసికంగా సంతోషంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు అవేర్నెస్ తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. వివేకానంద యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురంలో వివిధ వివేకానంద యోగ సెంటర్లలో ఉచితంగా యోగ క్లాసులు జరుగుతున్నాయి ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ సమాజంలో వ్యాపారస్తులు ఉద్యోగస్తులు విద్యార్థులు కూలీలు అనేక కేటగిరీలు ఉన్నారు వీరు విపరీతంగా పని ఒత్తిడికి గురవుతున్నారు. వీరు ప్రతిరోజు ఒక అర్థగంట వీళ్లు కల్పించుకుని యోగాసనాలు మెడిటేషన్ చేస్తే పని ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ కమిషనర్ పావని, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ భాస్కర్, డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, వివేకానంద ఆర్ట్స్ కాలేజ్ యోగా సెంటర్ గురువు వై. ఆంజనేయులు, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం - రూ.2 లక్షలు నష్టం



అగ్నికి ఆహుతైన పశుగ్రాసం

యాడికి, జూన్ 6 ప్రభాతవార్త

మండలంలోని నగరూరు గ్రామంలో పసల నారాయణస్వామికి చెందిన పశుగ్రాసం శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ప్రమాదవశాత్తు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా నారాయణస్వామి ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన రైతు. అయితే ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేదా అన్నది తెలియాల్సి వుంది.

## సత్యసాయి భక్తుడి ఔదార్యం అన్నప్రసాదం ఏర్పాటు



ఫలహారం వడ్డిస్తున్న సాయి భక్తులు

ఓబుళదేవరచెరువు, జూన్ 6, ప్రభాతవార్త : మ ండలంలోని కొండకమర్ల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో శుక్రవారం సత్యసాయి మొబైల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సాయి బాబా భక్తుడు వీరప్పగారిపల్లికి చెందిన ఇడగుట్ట ఆంజనేయులు వైద్య చికిత్సలకోసం వచ్చిన రోగులకు, బాబా భక్తులకు దాదాపు 500 మందికి అన్న ప్రసాదం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. మొబైల్ వైద్యశిబిరం వద్ద ప్రతి నెలా 6వ తేదీన అన్నదానం ఏర్పాటు చేస్తున్న ఆంజనేయులు కుటుంబ సభ్యులకు భక్తులు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో మల్లెల ఆంజనేయులు, రామక్రిష్ణ, వెంకటేష్, సోము తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం




మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

పుట్లూరు, జూన్ 6 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం కుమ్మెత జనార్ధన్‌రెడ్డి అనే రైతుకు చెందిన గడ్డివామి అగ్నికి ఆహుతైంది. పశువుల మేత కోసం నిల్వ చేసుకొన్న పశుగ్రాసం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో పూర్తిగా దగ్ధమైపోయింది. దీంతో దాదాపు 30 వేల రూపాయలు నష్టం వాటినట్లు బాధితులు వాపోయారు. మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ వెంకటనరసింహం పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు కమిషనర్ బాలస్వామి



కమిషనర్ బాలస్వామి

అనంతపురం జూన్ 6 ప్రభాతవార్త

ముస్లింలకు పవిత్రమైన బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఏర్పాట్లు ని పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. శనివారం జరుపుకోనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

06ATP06_06ATP06.qxd 06-06-2025 PM 11:48 Page 1



## త్యాగానికి ప్రతీక.. బక్రీద్

**- ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలి: ఎమ్మెల్యే అమిలినేని**

**కళ్యాణదుర్గం రూరల్ జూన్ 6 ప్రభాతవార్త**



త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే సురేంద్రబాబు కొనియాడారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం సోదరులందరికీ వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బానీ సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

**రైతుల పురోగతి మరియు ఆర్థిక అభివృద్ధే**

## మా పుష్కల్ ఆగ్రోటెక్ లక్ష్యం



**పుష్కల్ ఆగ్రోటెక్ ను ప్రారంభిస్తున్న ప్రతినిధి నరసింహారావు**

**కళ్యాణదుర్గం రూరల్ జూన్ 6 ప్రభాతవార్త**

రైతుల పురోగతి మరియు ఆర్థిక అభివృద్ధే మా లక్ష్యం అని పుష్కల్ ఆగ్రోటెక్ ప్రతినిధి, మా శివశక్తి గ్రూప్ అఫ్ సీఈఓ నరసింహ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక కొల్లాపురమ్మ దేవాలయం వెనుకాల పుష్కల్ ఆగ్రోటెక్ మందుల షాప్ ను నూతనంగా గొప్ప ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవాన్ని నరసింహ రావు చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... గత 29 సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రియ జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ లాంటి అబ్బుతమైన ఉత్పత్తులను రైతులకు అందించడమే ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు. నూతన వ్యవసాయంపై శ్రద్ధ ఉన్న రైతులు వివిధ టెక్నాలజీని ఉపయోగిస్తూ ఉంటారని, ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందన్నారు. అలగే మా సంస్థ నూతన టెక్నాలజీ, ఉత్పత్తులను రైతులకు అందిస్తామని తెలిపారు. రైతులకు అందుబాటులో మా కంపెనీ సిబ్బందిని అవగాహన కల్పించేందుకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శివసాగర్, శ్రీనివాస్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఆర్ ఏను వెంటనే పునరుద్ధరించాలి



**రంగయ్యతో కలిసి పాదయాత్ర చేస్తున్న శైలజనాథ్**

**బ్రహ్మసముద్రం జూన్ 6 ప్రభాతవార్త**

ఆర్డీటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ సాధన కోసం డాక్టర్ తలారి రంగయ్య చేస్తున్న ఆర్డీటి పరిరక్షణ పాదయాత్ర లో సింగనమల వైసీపీ సమన్వయకర్త సాకే శైలజానాథ్ శుక్రవారం పాదయాత్రలో పాల్గొన్నారు అనంతపురం జిల్లాలోని దళిత గిరిజనులకు జన్మనిచ్చింది తల్లిదండ్రులైతే జీవితాన్ని ఇచ్చింది ఆర్డిటి సంస్థని ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ,మహిళలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ కుటుంబాలకు విద్య, వైద్యం పట్ల అండగా ఉన్నటువంటి సంస్థ ఆర్డిటి అటువంటి సంస్థ పట్ల ఈ కూటమి ప్రభుత్వం పద్దుతున్న కుట్రను ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ల తెరిచి ఎఫ్ సి ఆర్ ఏ పర్మిషన్ ను పునరుద్ధరించాలని ఆ రోజు స్వచ్ఛందంగా మేమే రంగయ్య చేస్తున్న పాదయాత్ర విరమింప చేస్తామని అంతవరకు కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పడిన పోలీస్ యంత్రాంగం ఎంత ప్రయత్నం చేసిన రంగయ్య పాదయాత్ర ఆపే ప్రసక్తి లేదని ఆయన అన్నారు

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:**

త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షిం చారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్ల ప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. జిల్లాలో ఎల్లప్పుడూ మత సామరస్యం వెల్లివిరియాలన్నారు. బక్రీదు సంద ర్భంగా ముస్లిం సోదరులకు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్



**బుల్లెట్ రఫీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.**

**అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు చెందిన బుల్లెట్ రఫీ రాప్తాడు మార్కెట్ డైరెక్టర్ గా ఎంపికై శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్, పలువురు నియోజకవర్గం, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మధూడి విద్యార్థులు షైనింగ్ స్టార్ ఎంపిక

**అగళి, జూన్ 6 ప్రభాతవార్త**

10వ తరగతిలో 500 పైబడిన విద్యార్థులను విద్యాశాఖ షైనింగ్ స్టార్స్‌గా ఎంపిక చేసిందని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. ఇందులో మధూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు చందన, స్నేహరెడ్డి, విశ్వనాథ్, మనోజ్, నందుశ్రీ వీరు వీరికి సర్టిఫికెట్‌తోపాటు నగదు రివార్డును అందజేసే అవకాశాలు ఉన్నారు.

## ఐదేళ్లు పూర్తి చేసుకున్న సిబ్బందికి స్థాన చలనం

**- పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**పుట్టపర్తి( కలెక్టరేట్) జూన్ 06, ప్రభాతవార్త**

జిల్లాల ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బందిని పారదర్శకత, నిబంధనల ప్రకారం సీనియార్టీ ఆధారంగా వారు కోరుకున్న చోటుకే జిల్లా ఎస్పీ వి రత్న స్థాన చలనం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 12, ఏ.ఎస్.ఐ లు, 18, మంది హెడ్ కానిస్టేబుళ్లు, 30, మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ వి. రత్న కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సిలింగ్ కు పిలిచారు. ముందుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితా తో పాటు ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూపించారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు జిల్లా ఎస్పీ స్పష్టంగా సిబ్బందికి వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఏఓ సుజాత, సూపరింటెంట్ మల్లికార్జున, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా చాంద్ భాషా



**చాంద్ బాషాను అభినందిస్తున్న దృశ్యం**

**కనేకల్లు జూన్ 06, ప్రభాతవార్త**

కనేకల్ మండలం లైన్స్ క్లబ్ నూతన కమిటీ శుక్రవారం కనేకల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రైతు డిపో చాందు భా ష ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ గుప్తా హనుమాపురం నరేంద్ర ప్రధాన కార్యదర్శిగా క్రాసింగ్ ఆదినారాయణ సంయుక్త కార్యదర్శిగా మాల్యం అశోక్ కుమార్ ట్రెజరర్ గా గోపాల్ సంయుక్త ట్రెజరర్ గా షేక్ హుస్సేన్ ఎన్నుకున్నారు క్లబ్ మెంబ ర్షిప్ చైర్మన్ ఆనందరాజు కోఆర్డినేటర్ గా మహేష్ బాబు చైర్ పర్సన్ హనుమా పురం బాబు మార్కెటింగ్ కమ్యూనికేషన్ బి టి రమేష్ క్లబ్ అడ్మిట్ అడ్మినిస్ట్రేషన్ మాల్యం శరబన్న గౌడ క్లబ్ డైరెక్టర్గా సర్మాస్ ఖాన్ సురేష్ డాక్టర్ రంగయ్య రామాంజి మాబు సాబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చాంద్ భాషా మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను నా మీద అప్ప చెప్పినందుకు లైన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవ చేసేందుకు వివిధ రంగాల్లోనూ అందరిని ఆదుకునేందుకు తమ వంతు సయ శక్తుల కృషి చేస్తానన్నారు

## సుఖసంతోషాలతో బక్రీద్ జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ వి.రత్న**

**పుట్టపర్తి, జూన్ 06, ప్రభాతవా ర్త**

బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులందరూ సుఖ సంతోషాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతిగా నిలిచే ఈ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడ గోవధ చేయరాదని సూచించారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన



**మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం**

**లేపాక్షి, జూన్ 6 ప్రభాతవార్త**

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల కుక్ హెల్పర్లకు ఎంఇఒలు నాగరాజు, ఎంఇఒ-2 కుళాయప్పలు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణలో కుక్ హెల్పర్ల పాత్ర కీలకమన్నారు. మధ్యాహ్న భోజనాన్ని శుభ్రంగా తయారు చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పదార్థాలను వంటలో వాడాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు వేడి భోజనాన్ని సరఫరా చేయాలన్నారు. వంటపాత్రలను వంట చేయటానికి ముందు కూడా శుభ్రపరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కుక్ హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దారుగా అనీల్‌కుమార్



**నూతన తహశీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం**

**బెలుగుప్ప, జూన్ 6 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో శుక్రవారం నూతన తహశీల్దారు బి.అనిల్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. బిహీరేహాల్ మండలం నుంచి బెలుగుప్పకు వచ్చారని, తహశీల్దారుని విఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. తహశీల్దారు మాట్లాడుతూ.. రీ సర్వేపై, రేషన్ బియ్యంపై వృద్ధులకు డీలర్లే బియ్యాన్ని అందజేయాలని తెలిపారు. అందులోభాగంగా ప్రజల నుంచి వచ్చే సమస్యలపై అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆఫీసర్ మహబూబ్‌బాషా, విఆర్‌ఓలు రీసర్వే తహశీల్దారు సురేఖ పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగిన రంగయ్య పాదయాత్ర

**బ్రహ్మసముద్రం జూన్ 6 ప్రభాతవార్త**

సేవ్ ఆ డి టి సేవ్ అనంతపూర్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా బెడుగుప్ప మండలం గంచి తండా నుంచి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఉమామహేశ్వర్ నాయుడు బోయతిప్పేస్వామి తో కలిసి పాదయాత్ర చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బొమ్మగాని పల్లి నుండి రాయలప్ప దొడ్డి కన్నేపల్లి ముద్దలాపురం పిల్లల పల్లి సుగేపల్లి వరకు జన సందోహం మధ్య వైసీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల నాయకులు మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆర్డిటిని సంరక్షించుకోవాలన్న ఉద్దేశంతో చేపట్టిన పాదయాత్రకు ప్రజలు వారి నుండి అనూహ్య స్పందన వచ్చిందని వైసిపి నా య ం క ు ల ు తెలిపారు.



**పాద యాత్ర చేస్తున్న దృశ్యం →**

## గుత్తి ఆసుపత్రికి దుప్పట్లు వితరణ



**వైద్యాధికారికి దుప్పట్లు అందచేస్తున్న దృశ్యం**

**గుత్తి, జూన్ 6 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ వైద్యశాలకు శుక్రవారం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రోగుల సౌకర్యార్థం దుప్పట్లు వితరణ చేశారు. ఈ సందర్బంగా సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, రంగనాథరావుల ఆధ్వర్యంలో దాదాపు 10 వేల రూపాయలు విలువ చేసే 50 దుప్పట్లను వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్పకు అందచేశారు. భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి తమ సమితి కృషిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణరెడ్డి, సుధాకర్‌నాయుడు, హెచ్‌ఎం జిలాన్, మైను, నిజాం, శివ, దస్తగిరి, విజయకుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రాస్తారోకో



**కాలనీవాసులు రాస్తారోకో చేస్తున్న దృశ్యం**

**గుత్తి, జూన్ 6 ప్రభాతవార్త**

పట్టణంలోని జంగాల కాలనీ సమీపంలో శుక్రవారం కాలనీవాసులు రాస్తారోకో నిర్వహించారు. ఆ ప్రాంతాన్ని పోలీస్ శాఖ బ్లాక్ స్పాట్‌గా గుర్తించినప్పటికీ ప్రమాద నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. వాహనాల మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్నామని వారు వాపోయారు, ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, అడ్డంగా బారికేట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వారికి డివైఎఫ్ఐ నాయకులు సంఘీభావం తెలిపారు. తగు చర్యలు తీసుకుంటామని సిఐ వెంకటేశ్వర్లు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## జవాన్‌కు ఘన స్వాగతం



**జవాన్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం**

**గుత్తి, జూన్ 6 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం పాక్‌పై ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న గుత్తి ఆర్‌ఎస్‌కు చెందిన జవాన్ నాగేంద్రబాబుకు శుక్రవారం స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా జై గౌడ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రజలు సురక్షితంగా వున్నారంటే అందుకు దేశ సరిహద్దులో ఆర్మీ జవాన్లేనని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనను సత్కరించారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి




**నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం**

**గుంతకల్లు, జూన్ 6 ప్రభాతవార్త**

దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా పట్టణ అధ్యక్షురాలు బి.జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లా పేరూరు పంచాయతీ ఏడుగుర్రాలపల్లిలో 9వ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థినిపై అత్యాచారం చేయడం దారుణమన్నారు. ఒక గ్రామంలో ఆరు నెలలుగా బాలికపై అఘాయిత్యం జరుగుతున్నా ఆలస్యంగా వెలుగులోకి రావడం ముమ్మాటికి పోలీసుల వైఫల్యమే అన్నారు. కుటుంబంలో తండ్రి చనిపోయి తల్లి మతిస్థిమితం లేని పరిస్థితుల్లో వున్న బాలికపై అత్యాచారానికి పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పెట్రేగిపోతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాలిక కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, షాకిర, సరస్వతి, ఆదిలక్ష్మి, చిన్నలక్ష్మి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## యోగా, క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన



**బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం**

**గుంతకల్లు, జూన్ 6 ప్రభాతవార్త**

పట్టణంలోని 2వ సెక్టార్ పరిధిలోని మస్తాన్ పేట, బెంచి కొట్టాల అంగన్ వాడి కేంద్రంలో "కిషోర వికాసం" కార్యక్రమంలో భాగంగా బాలికలకు యోగా, క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, మంచి, చెడు స్పర్శల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికల తల్లులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.పుష్పావతి, ఏఎన్‌ఎంలు పద్మ, ఉల్లిగమ్మ, మహిళా పోలీసు లక్ష్మీదేవి, అంగన్‌వాడి వర్కర్లు నాగమణి, సుభాషిని, జూలీకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్జల ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

**గుత్తి, జూన్ 6 ప్రభాతవార్త**

గుత్తి మండలం బసినేపల్లి గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీమహాలక్ష్మీ సమేత గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్జల ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు సుధీంద్రనాథ్ స్వామివారికి, అమ్మవారికి వేకువజామున సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి తులసిమాలలతో అలంకరించి పానకం వడపప్పు నివేదించారు. అనంతరం శ్రీవిష్ణుసహస్ర నామపారాయణం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వైట్ బోర్డు వాహనాల్లో ప్రయాణీకులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తాం

**-స్పష్టం చేసిన గుంతకల్లు రోడ్డు రవాణా అధికారి ఎన్.వి.రాజాబాబు**



**ఆర్టీసీ బస్టాండులో ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లతో మాట్లాడుతున్న గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వి.రాజాబాబు. చిత్రంలో ఆర్టీసీ డీఎం ఎస్.అంపన్న ఉన్నారు**

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

వైట్ బోర్డు వాహనాల్లో ప్రయాణీకులను ఎక్కించుకొని రాకపోకలు సాగిస్తే కేసులు నమోదుచేసి భారీగా అపరాధ రుసుం వసూళు చేస్తామని గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వి.రాజాబాబు స్పష్టం చేశారు. వైట్ బోర్డు వాహనాల్లో ఆర్టీసీ బస్టాండ్‌వద్ద ప్రయాణీకులను ఎక్కించు కొంటుండటంతో తమకు బాడుగలులేక నష్టపోవాల్సి వస్తోందని పట్టణానికి చెందిన ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లు గురువారం వైట్ బోర్డు వాహనాలను అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శు క్రవారం సాయంత్రం ఉరవకొండకు వచ్చిన ఎన్.వి.రాజాబాబు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.అంపన్నతో కలిసి ఆందోళన చేసిన ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎల్లో బోర్డు వాహనదారులు భారీ మొత్తంలో ట్యాక్సులు కడతారని వైట్ బోర్డు వాహనాలు తెచ్చి బస్టాండ్ వద్ద నిలిపి ప్రయాణీకులను ఎక్కించుకుంటే ఇటు ఎల్లో బోర్డు వాహనదారులతోపాటు ఆర్టీసీ సంస్థకు నష్టం వస్తుందన్నారు. ఒకటి రెండు సార్లు చెప్పి చూద్దామని ఇప్పటిదాకా వేచి చూశామని అయినా వారిలో మార్పు కనబడటంలేదన్నారు. ఇకపై వైట్ బోర్డు వాహనాల్లో ప్రయాణీకులను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కేసులు నమోదు చేసినా మార్పు రాకపోతే వాహనం సీజ్ చేసి రిజిస్ట్రేషన్, లైసెన్సును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. కాగా పలువురు ప్రయాణీకులు ఆయనతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా వారి ఇబ్బందులను గమనించి నడపాలని అప్పుడు ఏ ప్రయాణీకుడు ప్రైవేటు వాహనాల్లో రాకపోకలు సాగించరని కోరారు.

## జగజ్యోతి బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి తరలిరండి

**-గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి**



**విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి**

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

జగజ్యోతి బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల 8వ తేదీన ఆదివారం విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో జరుగుతుందని నియోజకవర్గంలోని వీరశైవులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని గవిమఠ సంస్థానం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉత్తరాధికారి మాట్లాడారు. 7వ తేదీన ఉదయం 10 గంటలకు గవిమఠ సంస్థానం నుండి బసవేశ్వరుని విగ్రహం ఊరేగింపు జరుగుతుందన్నారు. 8వ తేదీన ఆదివారం ఉదయం 7 గంటలకు బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపనోత్సవం శాస్త్రోక్తంగా జరుగుతుందని ఈ కార్యక్రమంలో తనతోపాటు పాల్లూరు కళ్ళు హోలేమఠం చెన్నవీరాచార్యులు పాల్గొంటారని డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి తెలిపారు. ఉండబండ లింగా యత్, జంగమ సమాజం వారికి ఆర్థిక సాయం, సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు హెచ్.బండిగౌడ, హెచ్.వీరభద్రగౌడ్, టి.భరత్‌కుమార్, ఎం.వినోద్‌కుమార్, పి.మహేంద్ర, ఆర్.పి.వీరభద్రగౌడ్, కె.ఎం.వీరభద్రస్వామి, ఎం.ప్రకాష్‌గౌడ్, ఎం.గంగాధర స్వామి, రాకెట్ల వీరస్వామి, మోపిడి చంద్ర, పాటిల్ నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ నిధులు ఆపడం సరికాదు




**ఆర్డిటికు నిధులు విడుదల చేయాలంటూ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం**

**వజ్రకరూర్ జూన్ 6 ప్రభాతవార్త**

పేద ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ నిధులను ఆపడం సరికాదని నిబంధన సడలించి, నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ఆర్డిటి పరిరక్షణ సమితి, బంజారా సంఘం, ఎంఆర్పిఎస్ విభిన్న ప్రతిభావంతుల సంఘం, మహిళా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గరీబ్ హటావో ఆర్డిటి బచావో అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా భక్తులు ప్రసంగిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న వారిపై కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ డి టి సంస్థకు నిధులు ఆపడం సరికాదు అన్నారు. అధునాతన వైద్య పరికరాలతో జిల్లాలో మూడు ఆసుపత్రిలో నిర్మించి ఎందరికో వైద్య సేవలు అందిస్తున్నారు ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి, పేద విద్యార్థులకు విద్యనందిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తోందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలను అందజేసి వారి జీవితంలో వెలుగులు పూయిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంచార్జ్ తహసిల్దార్ నరేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ర్యాలీలో బంజారా సంఘం జాతీయ నేత కేశవ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బెంజిమెన్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా నాయకులు ఆనంద్ రాజ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మల్లికార్జున, మాజీ జడ్పిటిసి తులసీదాస్ నాయక్, వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా, బంజారా సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్, భవన కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర, బోజ్జన్న, కమలపాడు తండా ప్రతినిధి లాలునాయక్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను సంతోషంగా జరుపుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి**

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లీంలందరూ సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ పండుగ అందరినీ భక్తిభావంవైపు సన్మార్గంలో నడిపించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని కోరుకొంటున్నామన్నారు.



08ATP06_08ATP06.qxd 06-06-2025 PM 11:46 Page 1



# అరాచక శక్తులపై పోరాడిన కుటుంబం పరిటాల కుటుంబం



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**రామగిరి, జూన్ 6 ప్రభాతవార్త**

అరాచక శక్తులపై ఆనాటి నుంచి నేటి వరకు పోరాడిన కుటుంబం పరిటాల కుటుంబమని పరిటాల సునీతపై నింధలు వేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే తో పుదుర్తి ప్రకాష్‌రెడ్డికి టిడిపి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పేరూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, మాజీ వైస్ సర్పంచు వెంకటరామిరెడ్డి, నాయకులు చింతరంజన్ శ్రీనివాసులు, మాదన్న మాట్లాడారు. గురువారం మంలంలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో దళిత బాలికపై జరిగిన అఘాయిత్యాన్ని పరిటాల సునీత గుండాలు చేశారని ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే ఎమ్మెల్యే ఏం చేస్తోందని మాట్లాడటం పద్దతి కాదన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యేని సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నావ్, ఈ సంఘటన తెలిసిన వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారన్నారు. ఇలాంటి అఘాయిత్యాలను పరిటాల కుటుంబం ఎనాటికి క్షమించదన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంఘటనలు జరిగినా మీరు మాట్లాడలేదని చదువుకున్న వ్యక్తిగా ఇష్టానుసారం మాట్లాడటం సరికాదన్నారు. దళిత బాలికపై జరిగిన అఘాయిత్యం వారి తల్లిదండ్రులకే రెండు రోజుల రకితమే తెలిసిందని అలాంటిది ఎమ్మెల్యే ఏం చేస్తుందని మాట్లాడుతావా అంటూ తోపుదుర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిటాల కుటుంబంపై లేనిపోని నింధలు వేస్తూ మాట్లాడితే సహించేది లేదని వారు హెచ్చరించారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కంబదూరు, జూన్ 06, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం నందు శుక్రవారం సబ్సిడీ వేరుశనగ విత్తనాలను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడుతోనే రైతుల అభ్యున్నతి సాధ్యమవుతుందనీ అన్నాను. 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి జాఫర్ పేర్కొన్నారు. ఒక బస్తా రూ. 1674 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందని ఏఓ తెలియజేశారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ కార్డు , పట్టా పాస్ పుస్తకం , ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్ తో వ్యవసాయ శాఖ కార్యాలయ అధికారులను సంప్రదించి సబ్సిడీ వేరుశనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న, మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు,తలారి ఎర్రిస్వామి, ఆవుల తిప్పేస్వామి, రైతు సేవ కేంద్రం సిబ్బంది అనిల్, మోనా, శ్రావణి ,చరణ్ పాల్గొన్నారు

# వడ్రహట్టి గ్రామంలో మలేరియా, దోమల నియంత్రణ గురించి అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అగళి, జూన్ 6 ప్రభాతవార్త**

మలేరియా వ్యాధి దోమల నివారణ గురించి మండల పరిధిలోని వడ్రహట్టి గ్రామంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి షమివుల్లా సూపర్‌వైజర్ నర్సా రెడ్డి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమల నియంత్రణకు మాలథియాన్ డబ్ల్యూడిడి 25శాతం మందును పిచికారి చేసి గత సంవత్సరం వడ్రహట్టి గ్రామంలో మలేరియా జ్వరాలు సోకిన సందర్భంగా అది పిచికారి చేశామని వారు తెలిపారు. ఈ సారి ముందు జాగ్రత్తగా మలేరియా వ్యాపించకుండా ఇంటిలోని గదులలో మందును స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. ఆగస్టు, అక్టోబర్ నెలలో కూడా పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు.

మలేరియా నివారణ వారోత్సవాల సందర్భంగా వడ్రహట్టి, అగళిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శివానంద దోమల నియంత్రణ గురించి దోమతెరలు వాడుట గురించి ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం గురించి తెలియజేశారు. వారానికి ఒకసారి ఇంటిలోని నిల్వ ఉన్న నీటి పాత్రలను శుభ్రం చేసి కొత్తనీరు పట్టడం వల్ల దోమల లార్వాను అరికట్టి తద్వారా దోమల పెరుగుదలను నియంత్రణ చేయవచ్చని తెలిపారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడు వాపు వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిల్వ ఉన్న మురికి నీటిలో అబెట్ మందును వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలను మలేరియా నియంత్రణ మాసంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద, సూపర్‌వైజర్ నర్సారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు రాజు, గంగిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి రక్షిత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీతలకు జిల్లా విద్యాశాఖ అధికారులతో సన్మానం



చందన నేహారెడ్డి విశ్వనాథ్ నందశ్రీ మనోజ్

**అగళి, జూన్ 6 ప్రభాతవార్త**

ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షలో 500కుపైగా మార్కులు సాధించిన విద్యార్థులను షైనింగ్‌స్టార్ అవార్డుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు చందన 586, నేహారెడ్డి 581, విశ్వనాథ్ 573, నందశ్రీ 564, మనోజ్ 557మార్కులు సాధించారు. సదరు విద్యార్థులను జిల్లా విద్యాధికారి షైనింగ్‌స్టార్ అవార్డుతో సన్మానించారు. ఈ అవార్డుకు ఎంపికైన వారిని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 9న సన్మాన కార్యక్రమం జరుగునని, ఈ సన్మాన కార్యక్రమం కొత్తచెరువులోని టిటిడి కళ్యాణ మండపంలో జరుగునని తెలిపారు.

# రాయితీ వేరుశెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- విత్తన పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు



రైతులకు రాయితీ వేరుశెనగ విత్తన కాయల బస్తాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ పంట కాలంలో రైతులు సాగు చేసుకోవడానికిగాను 40శాతం రాయితీతో అందిస్తున్న వేరుశెనగ విత్తనకాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.వర ప్రసాద్ అన్నారు. పట్టణంలోని స్థానిక హార్టికల్చర్ కార్యాలయంవద్ద శుక్రవారం రాయితీ వేరుశెనగ విత్తనకాయల పంపిణీ కార్యక్రమాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు వారు వేరుశెనగ విత్తనకాయల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని సకాలంలో వేరుశెనగ విత్తన కాయలను అందిస్తోందన్నారు. రైతులు పంట పెట్టుకొని వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి మంచి దిగుబడి పొంది లాభపడలాని మనసారా కోరుకంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఉద్యోగి లక్ష్మిదేవి, టీడీపీ నాయకులు శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, కురుబ రమేష్, ప్యారం భరత్, చిట్టా రఘు తదితరులు పాల్గొన్నారు.

**వివిధ గ్రామాల్లో విత్తన పంపిణీ ప్రారంభించిన ఏవో:**

మండల పరిధిలోని రాకెట్ల, పి.కౌకుంట్ల తదితర గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 2,000 క్వింటాళ్ల విత్తనం కేటాయింపు జరిగిందని రైతు సేవా కేంద్రంలోనూ 40శాతం విత్తన వేరుశెనగ కాయలను అందుబాటులో ఉంచుతున్నామని కావలసిన రైతులు రిజి స్ట్రేషన్ చేసుకొని తీసుకోవచ్చన్నారు. కే-6, టీసీజీఎస్ 1694 రకాల విత్తనకాయలు క్వింటాల్ పూర్తి ధర 9,300 రూపాయలుకాగా 40శాతం రాయితీ 3,720 రూపాయలుపోనూ రైతు 5,580 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కెఎల్ 1812 రకం విత్తనకాయల పూర్తి ధర 8,200 రూపాయలుకాగా ఇందులో 40శాతం రాయితీ 3,280 రూపాయలుపోనూ రైతు 4,920 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పెద్దకౌకుంట్ల మాజీ సర్పంచ్ బి.ఎర్రిస్వామి, రాకెట్ల, కౌకుంట్లకు చెందిన నాయకులు ఎన్.రామమోహన్, ఎం. ప్రసాద్, టి.సిసింద్రి, నర్రా రామన్న, బోయ వెంకటేష్, వెంకటేశులు, మోపిడి ధనుంజయ, గాలి శ్రీనివాసులు, మాలపాటి మంజుల, సిద్దప్ప పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

-కార్మికులు, సిబ్బందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉచిత వైద్య శిబిరం

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పర్యవేక్షణలో జరిగిన వైద్య శిబిరంలో ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ వినీత సిబ్బందితో కలిసి పంచాయతీ కార్మికులు, సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ పగలు, రాత్రి అన్న తేడా లేకుండా పట్టణాని న్ని శుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తుంటారని వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరికైనా ఆరోగ్యమే మహా భాగ్యమని కార్మికులు, సిబ్బంది తమ ఆరోగ్యం గూర్చి శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

# 12న ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకోవాలి

- అవసరమైన సన్నాహాలు చేయండి

- ఏడీసీ మహమ్మద్‌జుబైర్



సభలో ప్రసంగిస్తున్న ఏడీసీ మహమ్మద్‌జుబైర్

**బళ్లారి, జూన్06, ప్రభాతవార్త**

ఈనెల 12న జిల్లాలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని సరైన రీతిలో నిర్వహించడానికి అసరమైన సన్నాహాలు చేయాలని ఏడీసీ మహమ్మద్‌జుబైర్ ఆదేశించారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి శుక్రవారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ హాలులో నిర్వహించిన ముందస్తు సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. మాట్లాడారు. ఈనెల 12న జిల్లా ప్రధాన కార్యాలయంతో సహా అన్ని తాలూకాల్లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకోవాలన్నారు. ఈ విషయంలో సంబంధిత తహసీల్దార్‌లు తమతమ తాలూకాల్లో సన్నాహాలు చేయాలన్నారు. జిల్లా మున్సిపల్ కార్పొరేషన్, నగర మండలి, మున్సిపాలిటీతో సహా అన్ని పట్టణ పంచాయతీల చెత్త పారవేసే వాహనాల్లో బాలకార్మిక మరియు బాల కార్మికులకు వ్యతిరేకంగా జింగిల్స్ ప్రసారం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలని అన్నిశాలకు సర్క్యులర్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా బాలకార్మిక ప్రాజెక్టు అధికారి ఎ.మౌనేష్ మాట్లాడుతూ ఈనెల 12న నగరంలోని డా.జోలదరాశి దొడ్డనగౌడ రంగ మందిరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకునే కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సమావేశంలో తెలియజేశారు. ఆరోజున అవగాహన ర్యాలీ కూడా నిర్వహించబడుతుందన్నారు. ఈ సందర్భగా ఆటో మైకింగ్ ద్వారా నినాదాలు చేయడం దా ్వరా బాలాకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ ఎన్, హోసమానే, జిల్లా కార్మిక అధికారి సిద్ధప్పఖైనూర్, జిల్లా బాలల రక్షణాధికారి జెరనాగప్ప, జిల్లా బాలల రక్షణ యూనిట్, వివిధ జిల్లాస్థాయి విభాగాలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**డి. హిరేహాళ్, జూన్ 6, (ప్రభాతావార్త**

రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు. శుక్రవారం డి. హిరేహాళ్ మండలం నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెదేపా శ్రేణులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. వాతావరణ మార్పుతో వస్తున్న సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న ముందు జాగ్రత్తలపై వైద్య సిబ్బందితో ఆరాతీశారు. సీజన్లో ఔట్ పేషెంట్ల సంఖ్య మరింత పెరగనున్నందున అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రికార్డులు పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులతో ఆరాతీశారు. మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వైద్యాధికారిణి లావణ్య, సిబ్బందిని ఆదేశించారు.

# సజావుగా డిఎస్‌సి పరీక్షలు



పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేసిన దృశ్యం

**గుత్తి, జూన్ 6 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన డిఎస్‌సి పరీక్షలు సజావుగా ప్రశాంతంగా కొనసాగాయి. పరీక్షలకు 242 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి వుండగా, వారిలో 25 మంది గైర్హాజరయ్యారు. కేవలం 217 మంది పరీక్షలకు హాజరుకయ్యారు. తొలిరోజు టిజిటి హిందీ, ఫిజికల్ సైన్స్, గణితం విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

# 11న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-కరపత్రాల విడుదలలో కౌలు రైతు సంఘం నాయకులు



కరపత్రాలను విడుదల చేస్తున్న కౌలు రైతులు

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఈనెల 11న నిర్వహించ తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి కౌలు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రంగారెడ్డి, ఎం.బాలరంగయ్య, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.సురేష్, బి.వెంకటేశులు పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలో శుక్రవారం వారు కౌలు రైతులతో కలిసి ఛలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛలో విజయవాడ కార్యక్రమంలో వ్యవసాయశాఖ కమీషనర్ ఆఫీసుకు వెళ్లి వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరుగుతుందని కౌలు రైతులు మంగళగిరిలో ఉన్న వ్యవసాయశాఖ సీసీఎల్‌ఏ కార్యాలయం వద్దకు చేరుకోవాలన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20,000 రూపాయలు సాయం అందించాలని భూమి యజమాని సంతకం తొలగించి గ్రామ సభల ద్వారా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వాస్తవ సాగుదారుల పేరుతోనే ఈ-క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని, భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటకు ఈ-క్రాఫ్ట్ చేయాలని, పంట రుణాలు రీ షెడ్యూల్‌చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల నాయకులు సుంకన్న, ఆంజనేయులు, వన్నూరుస్వామి, ఎర్రిస్వామి, కౌలు రైతులు కుళ్లాయప్ప, విజయ్, మారుతి, జయన్న, రామాంజి పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించాలన్నదే ఉద్దేశం

-శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ జాయింట్ డైరెక్టర్ ఎన్.కళ్యాణ్ కార్తీక్



ఉరవకొండలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న జాయింట్ డైరెక్టర్ ఎన్.కళ్యాణ్ కార్తీక్, వైస్ ప్రసిడెంట్ జె.ఎల్.శర్మ తదితరులు

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త**

టెక్నాలజీను వినియోగించి నాణ్యమైన నూతన వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు అందించాలన్నదే తమ ఉద్దేశమని శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ జాయింట్ డైరెక్టర్ ఎన్.కళ్యాణ్ కర్తీక్ అన్నారు. శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్‌లెట్‌ను ఉరవకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం పుష్కల్ అగ్రిటెక్ లిమిటెడ్ వైస్ ప్రసిడెంట్ జె.ఎల్.శర్మతో కలిసి ఆయన రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారభించారు. ఈ సందర్భంగా ఎన్.కళ్యాణ్ కార్తీక్ మాట్లాడుతూ శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ గత 29 సంవత్సరాలుగా నాణ్యమైన సేంద్రీయ, జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ లాంటి ఉత్పత్తులను రైతులకు అందిస్తూ రైతుల ఆర్థిక పురోగాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. జె.ఎల్.శర్మ మాట్లాడుతూ రైతులకు కావలసిన పంటల విషయాలు, పంటలకు ఆశించే చీడ పీడలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడానికి, క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన సూచనలు చేయడానికి ఫీల్డ్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అవుట్‌లెట్ స్టోర్ మేనేజర్ రవీంద్రశెట్టి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీదును ప్రశాంతంగా జరిగేలా చూడాలి

అధికారులకు ఆదేశమిచ్చిన ఆర్డీవో మహేష్



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మహేశ్

**ధర్మవరం, జూన్ 6(ప్రభాతవార్త)**

ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిదిలో బక్రీదు పం డుగ ప్రశాంతంగా జరిగేలా అధికారులు చూడాలని ఆర్డీఓ మహేశ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల అధికారులతో బక్రీదు పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశాన్ని ఆర్డీఓ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ...పవిత్రమైన బక్రీదు పండుగ నేపథ్యంలో పలు చోట్ల మసీదుల వద్దసెక్యూరిటీ, మెడికల్, నీటి వసతి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీసు, పశునం వర్ధకశాఖ,నీటి సరఫరాశాఖ అదికారులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదం

స్తంభాలను మార్చాలని టీడీపీ నాయకుల విజ్ఞప్తి

**ధర్మవరం, జూన్ 6,ప్రభాతవార్త**



దెబ్బతిన్న విద్యుతంబాన్ని పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది, టీడీపీ నాయకులు

పట్టణంలోని 12వ వార్డు లోనికోటలో విద్యుత్ స్థంభాల వల్ల ప్రమాదం పొంచి ఉందని కావున ప్రమాదాలుజరగకనే స్తంబాలను మార్చాలని టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరిశేసుధాకర్, పురుషోత్తం గౌడ్లు ట్రాన్స్కో అధికారులకు విజ్ఞప్తిచేశారు. నియోయోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు శుక్రవారం టీడీపీనాయకులతో కలిసి ట్రాన్స్కో సిబ్బందితో కలిసి వార్డులో ఉన్న విద్యుత్ స్తంబాలను పరిశీలించారు. వెంటనే స్త బాలను మార్చాలని కోరారు. అనంతరం వార్డులో ఎక్కడపడితే అక్కడ చెత్తను పడేశారని దీంతో స్థానికులు తీవ్రఅసౌకర్యానికి గురవుతున్నారని మున్సిపల్ కమిషనర్ ప్రమోద కుమార క్కు తెలియజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సిబ్బందిని పంపించి చెత్తను తొలగించి శుభ్రం చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 12వార్డు టీడీపీ ఇన్చార్జ్ షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నాట్యశిక్షణా శిబిర రజతోత్సవ వేడుకలు



సర్టిఫికెట్లు అందుకున్న నాట్యకళాకారులు

**ధర్మవరం, జూన్ 6(ప్రభాతవార్త)**

పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో 40 రోజులుగా నిర్వహిస్తున్న రజతోత్సవవేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. బాబుబాలాజీ, వేసవి శిక్షణా శిబిరంలోనాట్యగురువులు కమలబాలాజీ, రామలాలిత్య శిష్యులు 55మంది విద్యార్థులు కేవలం 45 రోజుల్లో నేర్చుకున్న కూచిపూడి, భరతనాట్య, జానపద నాట్యాలను ప్రదర్శించి పలువురిని ఆకట్టుకునేలా మైమరిపించారు. అనంతరం నాట్యకళాకారులకు బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్, ఆలయ చైర్మన్ చెన్నం శెట్టిజగదీశ్ చేతులమీదుగా సర్టిఫికెట్స్,మెడల్స్, జ్ఞాపికలను ప్రదానం చేశారు.

# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్, జూన్ 06, ప్రభాతవార్త**

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, దైవ పరీక్షలో కట్టుకున్న భార్యను వదిలి, కన్నకొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బానీ సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు.

టిడిపి సీనియర్ నాయకులు మృతికి

# ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నివాళి



గురుస్వామి మృతి దేహానికి నివాళులర్పిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**వజ్రకరూరు జూన్ 6 ప్రభాతవార్త**

మండలంలోని గడేహోతూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత గురుస్వామి శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మంత్రి తో పాటుగా మండల టిడిపి నాయకులు కూడా నివాళులర్పించారు.

# ఘనంగా గాయత్రి దేవి జయంతి వేడుకలు

**ధర్మవరం, జూన్ 6(ప్రభాతవార్త)**



పట్టణంలోని బ్రాహ్మణవీధిలో గాయత్రీదేవి ఆలయంలో గాయత్రీదేవి జయంతి వేడుకలను శుక్రవారం అర్చకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలతో పాటు పంచలోహాలతో అలంకరణ, వివిధ ఆభరణాలు, పూలతో అలంకరించి పూజలుచేశారు.అనంతరం అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

